ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 26.12.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వీర్ బాల దివస్ సందర్భంగా కొత్త ఢిల్లీలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను ప్రదానం చేశారు.

2. రానున్న కాలంలో సులభతర జీవనాన్ని పెంపొందించేందుకు, సంస్కరణలను కొనసాగించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోది చెప్పారు.

3. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు గ్రామాల్లో జీ రామ్ జీ పథకం కింద వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.

4. తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ స్టేడియంలో ఈరోజు భారత్ , శ్రీలంక జట్ల మధ్య మహిళల మూడవ టీ20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ జరుగుతుంది.

**PREZ- BAL PURASKAR**

వీర్ బాల దివస్ సందర్భంగా కొత్త ఢిల్లీలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను ప్రదానం చేశారు. 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాధారణ విజయాలు సాధించిన 20 మంది బాలలకు ఈ సంవత్సరపు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ... ఈ పురస్కారాలు అందుకున్న

వారికి, దేశ వ్యాప్తంగా ఉన్న బాలలకు స్ఫూర్తిని కలిగిస్తాయని రాష్ట్రపతి తెలిపారు. ఈ పురస్కారాలు అందుకున్న బాలలు - సాహసాలు, కళా సంస్కృతులు, పర్యావరణం, నూతన ఆవిష్కరణలు, శాస్త్ర సాంకేతిక రంగాలలో అసాధారణ కృషి చేశారని అన్నారు.

**BYTE-DROUPADI MURMU**

**NSD**

**PM - EASE OF LIVING**

రానున్న కాలంలో సులభతర జీవనం పెంపొందించే చర్యలను, సంస్కరణ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా కొనసాగించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోది చెప్పారు. సామాజిక మాధ్యమంలో మై గౌవ్ ఇండియా పోస్టును ప్రధానమంత్రి షేర్ చేస్తూ… సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ పాలనలో చోటు చేసుకున్న సత్ఫలితాలను వివరించారు. పన్ను చట్టాల సరళీకరణ, శీఘ్ర వివాద పరిష్కారం, కార్మిక నియమాల ఆధునీకరణ, పౌరులకు సంబంధించి పలు అంశాల్లో సంక్లిష్టతల నివారణ, మొదలైనవి ప్రధానమంత్రి ప్రస్తావించారు. ప్రజలలో విశ్వాసం పాదుకొల్పడం, దీర్ఘకాలిక ప్రగతి, సుస్పష్ట విధానాలతో దైనందిన జీవన ప్రమాణాలు మెరుగుపరచడం వంటి అంశాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రధానమంత్రి ఆ పోస్టులో పంచుకున్నారు.

**NSD**

**SHIVRAJ - VIKSIT BHARAT G RAM G**

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు గ్రామాల్లో జీ రామ్ జీ పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు ఉన్న వంద రోజుల పని దినాలను 125 కు పెంచినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోగా పని కల్పించకపోతే వికసిత్ భారత్ జీ రామ్ జీ చట్టం కింద గ్రామీణ కూలీలకు తప్పని సరి నిరుద్యోగ భృతిని అందజేయడం జరుగుతుందని కూడా శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఈ పథకం కింద ఏటా వేతనాలు, పరికరాలు, పరిపాలనా పరమైన ఖర్చులు కలిపి 1 లక్షా 51 వేల కోట్ల రూపాయలు అవసరమని కేంద్రం 95 వేల కోట్ల రూపాయలు భరిస్తుందని మిగతాది రాష్ట్రాలు చెల్లిస్తాయని

పేర్కొన్నారు.

**NSD**

**PM - CHIEF SECRETARIES**

రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల ఐదవ సదస్సు ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోది అధ్యక్షతన ప్రారంభమవుతుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ప్రధానమంత్రి రేపు, ఎల్లుండి పాల్గొంటారు. జాతీయ అభివృద్ధి అంశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిరంతర చర్చలు సాగించాలన్న లక్ష్యంపై చర్చ జరుగుతుంది. ప్రధానమంత్రి సహకార సమాఖ్య విజన్ ను అనుసరించి మానవ వనరుల సామర్థ్యాన్ని భవిష్యత్తు సమ్మిళిత అభివృద్ధి కోసం వినియోగించుకునే దిశగా కేంద్రం, రాష్ట్రాలు సంయుక్త కార్యాచరణపై సదస్సులో విస్తృత చర్చలు జరుగుతాయి. ఉమ్మడి అభివృద్ధి అజెండాను ఖరారు చేసే విషయంపై చర్చలు ఈ సదస్సులో చోటు చేసుకుంటాయి.

**NSD**

**SHAH-ANTI TERROR CONFERENCE**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో ఉగ్రవాద వ్యతిరేక సదస్సును ప్రారంభిస్తారు. ఈ సదస్సులో జాతీయ భద్రతను ప్రభావితం చేసే అంశాలు, ఉగ్రవాదం నుండి ఉత్పన్నమయ్యే ముప్పులపై చర్చలు జరుగుతాయి. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలలో నిమగ్నమైన కార్యాచరణ దళాలు, సాంకేతిక, చట్టపరమైన, ఫోరెన్సిక్ నిపుణులు రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో చర్చిస్తారని హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉగ్రవాద ముప్పుపై సమన్వయ చర్యల కోసం వివిధ సంస్థల మధ్య సమన్వయాన్ని ఏర్పరచడంపై ఈ సదస్సు దృష్టి సారిస్తుందని పేర్కొంది.

**NSD**

**RAILWAYS FARE RATIONALISATION**

హేతుబద్ధీకరించిన రైలు చార్జీలు ఈరోజు నుంచి అమలులోకి వచ్చాయి. సబర్బన్ రైళ్లలో ప్రయాణించే వారి ఛార్జీల్లోను, సీజన్ టికెట్ ఛార్జీల్లోను మార్పు ఉండదు. ఇంతకుముందు టికెట్లు రిజర్వ్ చేసుకున్న వారికి పెరుగుదల వర్తించదు. 215 కిలో మీటర్ల లోపు ఛార్జీల్లో

పెంపుదల లేదు. రెండవ తరగతి, ఆర్డీనరి, స్లీపర్ క్లాస్ ఆర్డీనరీ, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ విభాగాల్లో దశల వారిగా రైలు ఛార్జీలను హేతుబద్ధీకరించారు.

**NSD**

**PM-SANTHALI CONSTITUTION**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత రాజ్యాంగం సంతాలీ అనువాదాన్ని ఆవిష్కరించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోది హర్షం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని గురించిన అవగాహన పెంపొందించేందుకు, ప్రజాస్వామ్య భాగస్వామ్యాన్ని విస్తృత పరిచేందుకు ఈ సంతాలీ భాషా అనువాదం దోహదపడుతుందని సామాజిక మాధ్యమంలో తెలిపారు. సంతాలీ సంస్కృతి, విశిష్టమైందని దేశాభివృద్ధిలో సంతాలీ ప్రజల సేవలు గర్వకారణమని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

**US H-1B VISA**

H-1B అమెరికన్ వీసా ఎంపిక ప్రక్రియలో చేసిన సమూల మార్పు ఆ దేశంలో ఉన్న మన సాంకేతిక నిపుణులు, భారతీయ అమెరికన్ కుటుంబాలపై ప్రభావం చూపనుంది. ఇంతకుముందు H-1B ఎంపిక లాటరీ పద్ధతిలో మాత్రమే జరిగేది. ఇప్పుడు నిపుణులు పొందుతున్న వేతన స్థాయిలకు ప్రాధాన్యం ఇస్తూ H-1B క్యాప్ సెలక్షన్స్ జరుగుతాయి. అమెరికన్ల వేతనాలు, పని పరిస్థితులు, ఉద్యోగ అవకాశాలను పరిరక్షిస్తునే ఆ దేశంలో ఉన్నత స్థాయి నిపుణుల కొరతను తీర్చే ఉద్దేశ్యంతో H-1B వీసా జారీలో మార్పు చేసినట్లు డిపార్ట్ మెంట్ ఆఫ్ హోం లాండ్ సెక్యూరిటీ తెలియజేసింది.

**NSD**

**PUNJAB - SHAHEED UDHAM SINGH**

జలియన్ వాలా బాగ్ లో మారణకాండ సృష్టించిన జనరల్ మిషల్ డయ్యర్ పై ప్రతీకారం తీర్చుకున్న విప్లవ వీరుడు షాహీద్ ఉదమ్ సింగ్ 126వ జయంతిని ఈరోజు జరుపుకుంటున్నారు. అవిభక్త భారతదేశంలో పంజాబ్ లో సునమ్ గ్రామంలో 1899 లో ఇదే రోజున ఉదమ్ సింగ్ జన్మించారు. రామ్ మహ్మద్ సింగ్ ఆజాద్ పేరుతో బ్రిటీష్ వాళ్ల అదుపులో

ఉండగానే ఉదమ్ సింగ్ డయ్యర్ ను హతమార్చారు. గదర్ పార్టీలోను, హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ లోను ఆయన సభ్యుడిగా ఉండేవారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఉదమ్ సింగ్ కు శ్రద్ధాంజలి ఘటించారు. జలియన్ వాలా బాగ్ లో బలైపోయిన దేశ ప్రజల పక్షాన ప్రతీకారం తీర్చుకునేందుకు ఉదమ్ సింగ్ అసాధారణ ధైర్య సాహసాలను ప్రదర్శించారని కొనియాడారు.

**NSD**

**WOMEN'S T20 CRICKET**

తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ స్టేడియంలో ఈరోజు భారత్ , శ్రీలంక జట్ల మధ్య మహిళల మూడవ టీ20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారతజట్టు 2-0 ఆధిక్యంలో ఉంది. ఆదివారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ శ్రీలంకను 8 వికెట్ల తేడాతో ఓడించగా, మంగళవారం విశాఖపట్నంలో జరిగిన రెండో మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**NSD**

**SHUKLA DP-I 26.12.2025**

**PREZ- BAL PURASKAR**

President Droupadi Murmu conferred the Pradhan Mantri Rashtriya Bal Puraskar on the occasion of Veer Bal Diwas in New Delhi today. This year, 20 children from 18 States and Union Territories have been awarded for demonstrating outstanding achievements. Speaking on the occasion, the President said that the awards will encourage the recipients and also inspire children across the country. President Murmu noted that the award-winning children have made extraordinary contributions in various fields, including bravery, art and culture, environment, innovation, and science and technology.

**BYTE-DROUPADI MURMU**

**<><>SAKLEN/1046HRS**

**SINGHAL DP-I 26.12.2025**

**PM - EASE OF LIVING**

Prime Minister Narendra Modi has said that his government is

committed to enhancing ease of living, and the reform trajectory will continue with even more vigour in the coming times. Sharing a post of My GovIndia on social media, Mr Modi highlighted how 2025 marked a clear shift in governance, with reforms focused on outcomes, not complexity. He underlined that simpler tax laws, faster dispute resolution, modern labour codes, and decriminalised compliance reduced friction for citizens and businesses alike. The Prime Minister added that his government's emphasis was on trust, predictability, and long-term growth, showing how well-designed policy can quietly improve everyday life.

<><>DIPENDRA/1059

**SINGHAL DP-I 26.12.2025**

**PM - CHIEF SECRETARIES**

Prime Minister Narendra Modi will chair the three-day fifth National Conference of Chief Secretaries in New Delhi beginning today. Mr Modi will chair the conference on tomorrow and the day after. The Conference marks another important milestone in strengthening Centre - State partnership through structured and sustained dialogue on national development priorities.

Anchored in the Prime Minister’s vision of cooperative federalism, this Conference serves as the forum where Centre and States collaborate, designing a unified roadmap to maximise India’s Human Capital potential and accelerate inclusive, future-ready growth.

The Conference will be devoted to intensive deliberations aimed at finalising a common development agenda. The Conference will focus on the theme Human Capital for Viksit Bharat covering best practices and strategies for States and UTs to follow. Under this theme, special emphasis will be placed on five key areas - Early Childhood Education, Schooling, Skilling, Higher Education, Sports and Extracurricular activities. The National Conference of Chief Secretaries has been organised annually over the past four years. The first Conference was held in Dharamshala in June 2022.

<><>DIPENDRA/1121

**SINGHAL DP-I 26.12.2025**

**SHIVRAJ - VIKSIT BHARAT G RAM G**

Union Rural Development Minister Shivraj Singh Chouhan has said that under the Viksit Bharat: G RAM G Scheme, development works will be carried out in villages to realise the vision of a Viksit Bharat by 2047. In an

interview with DD News, Mr Chouhan said that the scheme increases the statutory wage employment guarantee from 100 days to 125 days per rural household. The Minister highlighted that the newly enacted Viksit Bharat: G RAM G Act, provides a mandatory unemployment allowance if work is not provided within 15 days of application.

**(Byte - Shivraj Singh Chouhan)**

The Minister said that the total estimated annual requirement of funds on wage, material, and administrative components is over one lakh 51 thousand crore rupees, including the State share. Mr Chouhan said, of this, the Central share is over 95 thousand crore rupees.

<><>DIPENDRA/1204

**SHUKLA::ANJALI MP-I 26.12.2025**

**RAILWAYS FARE RATIONALISATION**

The Railways has rationalised its passenger fare structure with effect from today, with the objective of balancing affordability for passengers and sustainability of operations. Under the revised fare structure, there is no change in fares for suburban services and Season Tickets, including both suburban and non-suburban routes. The revised fares are applicable only on tickets booked on or after today. Tickets booked before will not attract any additional charges, even if the journey is undertaken after the effective date.

For Ordinary Non-AC (Non-Suburban) services, fares have been rationalised in a graded manner across Second Class Ordinary, Sleeper Class Ordinary, and First Class Ordinary. In Second Class Ordinary, there is no increase in fare for journeys up to 215 kilometres to ensure that short-distance and daily commuters are not impacted.

**CB/BHANU/ISHANI/0638**

**SINGHAL DP-I 26.12.2025**

**PM-SANTHALI CONSTITUTION**

Prime Minister Narendra Modi has commended the release of the Constitution of India in the Santhali language by President Droupadi Murmu. In a social media post, Mr Modi said that this will help deepen constitutional awareness and democratic participation. The Prime Minister noted that the country is very proud of the Santhali culture and the contribution of the Santhali people to national progress.

**PRIYA/0942HRS**

**SHUKLA MP-II 26.12.2025**

**US H-1B VISA**

A sweeping change to the US H-1B visa selection process will have effect among Indian technology professionals and Indian American families. Department of Homeland Security (DHS) formally notified that future H-1B cap selections will be weighted based on wage levels rather than random lottery alone. DHS said the rule is intended to address shortages in positions requiring highly skilled or highly educated workers while protecting the wages, working conditions, and job opportunities of US workers. For Indian nationals who account for a large share of H-1B approvals and dominate the long employment based green card backlog the shift is being closely watched as a potential restructuring of how foreign talent enters the US technology workforce.

**SAKSHI/IANS/0656**

**SHUKLA MP-I 26.12.2025**

**SHAH-ANTI TERROR CONFERENCE**

Union Home Minister Amit Shah will inaugurate Anti-Terror Conference in New Delhi today. The Ministry of Home Affairs said that the two day conference is a meeting point for operational forces, technical, legal and forensic experts engaged in counter terrorism for deliberations on issues impacting national security and threats emerging out of terrorism. It added that the key focus of the conference will be on developing synergies among various stakeholders by establishing formal and informal channels for coordinated action against the menace of terrorism.

The Ministry also said that the conference will include sessions on collecting evidence from foreign jurisdictions, digital forensics and data analysis in counter terrorism investigations, emerging hybrid threats to national security among others. The two day conference is being organised by the National Investigation Agency.

**CB/SHIVANG/0400**

**SHUKLA::ANJALI MP-I 26.12.2025**

**PUNJAB - SHAHEED UDHAM SINGH**

Nation is remembering Shaheed Udham Singh on his 126th Birth Anniversary, today. Born in 1899 on this day in village Sunam of Punjab in

the undivided India, revolutionary freedom fighter avenged the Jallianwala Bagh massacre by assassinating Michael O'Dwyer, the then Lieutenant Governor of Punjab. While in custody of the Britishers, he used the name 'Ram Mohammad Singh Azad', representing the three major religions in India and his anti-colonial sentiments. He was an active member of Ghadar Party and Hindustan Socialist Republic Association (HSRA).

**RAJESH BALI/JALANDHAR/MAIL/0725**

**SINGHAL DP-I 26.12.2025**

**SHAH - UDHAM SINGH**

Union Home Minister Amit Shah today paid tribute to the freedom fighter, Shaheed Udham Singh, on his birth anniversary. In a social media post, Mr Shah said that the immortal martyr Udham Singh displayed unparalleled courage and valor in avenging the countrymen who were martyred in the Jallianwala Bagh massacre. He said that Udham Singh also played a leading role in spreading the flame of the Indian freedom struggle to foreign lands through the Ghadar movement. Mr Shah said that his saga of bravery is an inexhaustible source of inspiration for the youth of the country, instilling in them a deep sense of devotion to their motherland.

<><>DIPENDRA/1131